# పత్రికా ప్రకటన

తేది.12.09.2017.

## రాత్రి సమయంలో తలుపులు తెరచిన ఇళ్ళలో మరియు బడ్డీ కొట్టుపగలకొట్టి దొంగతనానికి పాల్పడిన నలుగురు నిందితుల అరెస్టు

### వారి వద్దనుండి రూ.65 వేల విలువ చేసే చోరీసొత్తు (బంగారం 12 గ్రాములు మరియు ఎల్.ఇ.డి టీ.వి, నగదు, సిగరేట్లు, ఇత్తడి ప్లేటు) స్వాధీనం

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.11.09.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిదిలో, జి.ఎస్.రాజు రోడ్డులో ఎల్.ఇ.డి.టీ.వి కలిగి అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో నిందితులు అజిత్‌సింగ్ నగర్, సత్యన్నారాయణపురం, భవానీపురం మరియు ఉయ్యూరు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో తలుపులు దగ్గరకు వేసిన ఇళ్ళను దొంగతనానికి ఎంచుకుని మరియు తాళాం వేసియున్న బడ్డీకొట్టులను విరకొట్టి ఇంటిలోని బంగారు వస్తువులు, టి.వి, పాన్ షాపులో సిగరేట్లు, ఇత్తడి ప్లేటు, నగదు దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఆ నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్దనుండి సుమారు రూ.65 వేలు విలువచేసే చోరీ సొత్తు అయిన బంగారం (12 గ్రాములు), ఎల్.ఇ.డి.టి.వి, సిగరేట్లు, ఇత్తడి ప్లేటు రూ.3,000 వేలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో విజయవాడ, బుడమేరు మధ్యకట్ట మరియు సితారా సెంటర్‌కు చెందిన 1) ధనికొండ దుర్గా ప్రసాద్ అలియాస్ ప్రసాద్ (24 సం॥) 2) అనసూరి మనికంఠ (24 సం॥), 3) పంది వెంకట రత్నం అలియాస్ రవి (28 సం॥), 4) కొప్పుల గోపీరాజు (24 సం॥) ఈ నలుగురు స్నేహితులు. వీరు చెడు వ్యసనాలకు అలవాటుపడి తేలికగా డబ్బులు సంపాదించాలని ఏదైనా దొంగతనం చేసి దానిద్వారా వచ్చే డబ్బులతో వ్యసనాలు తీర్చుకోవచ్చని నిర్ణయించుకుని అనుకున్నదే తడవుగా 2016వ సంవత్సరంలో సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక ఇంటిలో నేరము మరియు 2017వ సంవత్సరంలో అజిత్‌సింగ్ నగర్‌లో పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక ఇంటిలో నేరము, భవానీపురంలో పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక బడ్డీకొట్టులో నేరము మరియు ఉయ్యూరు టౌన్‌లో పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక బడ్డీకొట్టులో నేరము చేసినట్లు వెల్లడి కావడంతో వారి వద్దనుండి సుమారు రూ.65 వేలు విలువచేసే చోరీ సొత్తు అయిన బంగారం (12 గ్రాములు), ఎల్.ఇ.డి.టి.వి, సిగరేట్లు, ఇత్తడి ప్లేటు, రూ.3,000 వేలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.11.09.2017న సి.సి.యస్. పోలీస్ వారికి అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిదిలో, జి.ఎస్.రాజు రోడ్డులో ఎల్.ఇ.డి.టీ.వి కలిగి అనుమానాస్పదంగా తిరుగుతున్న 1) ధనికొండ దుర్గా ప్రసాద్ అలియాస్ ప్రసాద్ (24 సం॥) 2) అనసూరి మనికంఠ (24 సం॥), 3) పంది వెంకట రత్నం అలియాస్ రవి (28 సం॥), 4) కొప్పుల గోపీరాజు (24 సం॥) నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్దనుండి సుమారు రూ.65 వేలు విలువచేసే చోరీ సొత్తు అయిన బంగారం (12 గ్రాములు), ఎల్.ఇ.డి.టి.వి, సిగరేట్లు, ఇత్తడి ప్లేటు, రూ.3,000 వేలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --